بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 31.01.2025 (Telugu)**

# గజ్వ జీ ఖరద్, సరియ్య హజ్రత్ అబ్బాన్ సయీద్, గజ్వ ఖైబర్ నేపథ్యంలో మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 31.01.2025 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, (సిర్రె) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

గత జుమాలో గజ్వ జీ ఖరద్ గురించి ప్రస్తావిస్తుంటిని. ఇంతకు ముందు చెప్పినట్లు ఈ గజ్వకు బయలు దేరే కంటే ముందు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొందరు అనుచరులను శత్రువుని వైపు పంపారు. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం తమ సైన్యంను తీసుకొని వారి వెనుక పయనమైనారు. దీని వివరాలు ఇంకా ఇట్లు వ్రాయబడినవి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు చేరుకున్నప్పుడు శత్రు సైన్యం వారిని చూసెను. కావున వారు పారిపోయిరి. ముస్లింలు శత్రువుల విడిది వద్దకు చేరుకున్నప్పుడు హజ్రత్ అబూఖతాద (రజి) గుర్రం అక్కడ ఉండెను. దాని తొడల వెనుక భాగాలు కోసివేయబడి ఉండెను. ఒక అనుచరుడు ఇట్లు వేడుకొనెను. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబూఖతాదహ్ (రజి) గుర్రపు తొడల వెనుక భాగాలు కోసివేయబడి ఉన్నాయి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దాని వద్ద నిలబడి రెండు సార్లు ఇట్లన్నారు. విచారం! యుద్ధంలో ఎంత మంది నీకు శత్రువులుగా ఉండిరి. అనంతరం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు ఇంకా ముందుకెళ్ళిరి. అబూఖతాదహ్ (రజి) మరియు మస్అదహ్ పరస్పరం రెజ్లింగ్ (కుస్తీ)లో పోటీ పడిన ప్రాంతానికి చేరుకొనిరి. (గత ఖుత్బాలో దీని గురించి ప్రస్తావించబడెను.) అబూఖతాదహ్ (రజి) చద్దరులో చుట్టబడి ఉన్నారని వారు భావించారు. ఒక అనుచరుడు ఇట్లు వేడుకొనెను. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబూఖతాదహ్ (రజి) అమరులైనట్లు కనిపిస్తుంది. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ అబూఖతాదహ్‌ను కరుణించుగాక! నాకు గౌరవం ప్రసాదించిన ఉనికి సాక్ష్యంగా! అబూఖతాదహ్ శత్రువులను వెంబడిస్తు ఎగతాళి పద్యాలు పాడుతున్నాడు. హజ్రత్ అబూబక్ర్ (రజి) మరియు హజ్రత్ ఉమర్ (రజి) వేగంగా ముందుకు వెళ్ళి చద్దరు తొలగించి చూడగా మస్అదహ్ ముఖం కనిపించెను. వారిద్దరు ఇట్లనిరి. అల్లాహు అక్బర్! అల్లాహ్ అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిజమే చెప్పారు. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! ఇతడు మస్అదహ్. ప్రతిస్పందనగా అనుచరులు కూడ తక్బీర్ నినదించిరి. అంతలోనే అబూఖతాదహ్ (రజి) ఒంటెలను కొట్టుకుంటూ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద హాజరైరి.

వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబూఖతాదహ్! నీకు విజయ శుభాకాంక్షలు. అబూఖతాదహ్ అశ్వరోహణుల నాయకుడు. ఓ అబూఖతాదహ్! అల్లాహ్ నీలో శుభం కలిగించుగాక! రెండవ కథనంలో ఇట్లు గలదు. నీ సంతానం మరియు నీ భావి తరాలలో శుభం కలిగించుగాక! అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబూఖతాదహ్! నీ ముఖానికి ఇదేమైనది? వారిట్లు బదులిచ్చిరి. నా తల్లిదండ్రులు మీ కొరకు త్యాగమగుదురు గాక! నాకొక బాణం తగిలెను. మీకు గౌరవం ప్రసాదించిన ఉనికి సాక్ష్యంగా! నేను బాణం పీకి వేశానని భావించాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబైఖతాదహ్! నా దగ్గరికి రా! నేను దగ్గరికి వెళ్లగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో సున్నితంగా ఆ బాణం తీసివేసి, తమ నోటి ఉమ్ము పెట్టి, తమ హస్తం దానిపై పెట్టిరి. వారు రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి. మీకు ప్రవక్తుత్వం ప్రసాదించిన ఉనికి సాక్ష్యంగా! నాకెన్నడు గాయం తగలనట్లు, ఎటువంటి గాయం లేదని నేను భావించితిని. ఒక కథనంలో ఇట్లు గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. హజ్రత్ అబూఖతాదహ్ (రజి)ను చూసినప్పుడు ఇట్లనిరి. ఓ అల్లాహ్! ఇతని కేశాలు, చర్మంలో శుభం కలిగించుము. ఇంకా ఇట్లనిరి. నీకు విజయ శు భాకాంక్షలు. వారిట్లు తెలిపిరి. నేనిట్లు వేడుకున్నాను. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మీకే విజయ శుభా కాంక్షలు. అనంతరం వారు (రజి) 70 సం॥ల వయసులో మృతి చెందినప్పుడు కూడ వారి ముఖం 15 సం॥ల యువకుని వలె కనిపిస్తుండెనని అంటారు.

జుల్‌ఖరద్‌కు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేరుకొనుట గురించి ఇట్లు ప్రస్తావన గలదు. హజ్రత్ సల్మ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇషా సమయంన చేరుకొని నేను శత్రువులను నిలువరించిన చోట ఒక చెలిమ వద్ద విడిది చేశారు. ఒంటెలను, నేను శత్రువు నుండి గుంజుకున్న ప్రతి వస్తువును వారు సల్లల్లాహు అలైహి వసల్లం వశపరచుకొనిరి. ఆయా శత్రువు నుండి గుంజుకున్న ఒంటెలలోని ఒక ఒంటెను హజ్రత్ బిలాల్ (రజి) వధించిరి. దాని కాళేయం, వీపుపై ఎత్తుగా ఉన్న మాంసంను వేయించి అందించిరి. హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ (రజి) ఖర్జూరములతో నిండి ఉన్న పది ఒంటెలను పంపిరి. అవి జుల్ ఖరద్ ప్రాంతంలో వారి (సల్లం) కు అందినవి.

హజ్రత్ సల్మ (రజి) ఇట్లు తెలిపిరి. నేనిట్లు వేడుకొంటిని. దాహంతో ఉన్న శత్రువులను నీళ్ల వద్దకు రాకుండా నేను అడ్డుకొంటిని. మీరు సల్లల్లాహు అలైహి వసల్లం వంద సైనికులతో నన్ను పంపండి. నేను వారిని వెంబడించి వారి ప్రతి సమాచారిని హత్య చేయుదును. వారు సల్లల్లాహు అలైహి వసల్లం హాస్యించిరి. అప్పుడు అగ్ని వెలుగులో వారి సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర దంతాలు కనిపిస్తుండెను. ఇట్లనిరి. సల్మా! నువ్వు ఇలా చెయ్యగలవా? నేనిట్లంటిని. మీకు గౌరవం ప్రసాదించిన ఉనికి ప్రమాణంగా! చేయగలను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. مَلَكْتَ فَاسْجِحْ అనగా నువ్వు వారిని బంధించినప్పుడు వారితో మృదువుగా వ్యవహరించుము. ఇది అరబ్బుల సామెతలలోని ఒక సామెత. ఉత్తమ క్షమించుటనగా మృదువుగా వ్యవహరించుము, కఠినంగా వ్యవహరించకుము.

ఈ గజ్వ కొరకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బుధవారం రోజున ఉదయం బయలు దేరిరి. శత్రువుల సమాచారం తెలియాలని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రాత్రి, ఒక పగలు జుల్ ఖరద్‌లో విడిది చేశారు. అనంతరం సోమవారం రోజున వారు తిరిగి మదీనాకు చేరుకున్నారు.

ఇలా వారు ఐదు రాత్రులు మదీనా నుండి బయట ఉన్నారు.

ఇప్పుడు మరొక సరియ్యా గురించి ప్రస్తావింతును. ఇది సరియ్యా హజ్రత్ అబ్బాన్ బిన్ సయీద్ అనబడుతుంది. ఇది నజద్ వైపు సంభవించెను. ఈ సరియ్యా హిజ్రీ 7వ సం॥లో ముహర్రమ్ నెలలో జరిగింది. కాని మరొక కథనంలో దీని తేదీ హిజ్రీ 7వ సం॥ జమాదిఉస్సాని ప్రస్తావించబడెను. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) కూడ దీనిని 7వ హిజ్రీ సం॥ ముహర్రమ్ నెల అని వ్రాశారు. ఇదే సముచితంగా కనిపిస్తుంది. హజ్రత్ అబ్బాన్ (రజి) తండ్రి గొప్ప ఖురైష్‌లలో ఒకరు. వారి సోదరులు అమర్ మరియు ఖాలిద్ ఇంతకు ముందే ఇస్లాం స్వీకరించిరి. వారు (రజి) హిజ్రీ 13వ సం॥లో అమరులైనారు. కాని మరొక కథనం ప్రకారం హిజ్రీ 27వ సం॥లో హజ్రత్ ఉస్మాన్ (రజి) ఖిలాఫత్‌లో మృతి చెందారు. ఈ సరియ్యా ప్రస్తావన సహీ బుఖారిలో ఇట్లు గలదు. హజ్రత్ అబ్బాన్ (రజి)ను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సరియ్యాలో నాయకునిగా నియమించి మదీనా నుండి నజద్ వైపునకు పంపిరి. హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. అనంతరం అబ్బాన్ మరియు వారి సహచరులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఖైబర్ చేరుకొనిరి. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం దానిని జయించిరి.

ఇలాగే మరో ప్రఖ్యాత గజ్వ (యుద్ధ) ప్రస్తావన చరిత్రలో లభిస్తుంది. ఇది గజ్వ ఖైబర్ అనబడుతుంది. ఖైబర్ అనేది చెలిమలు, అధిక నీళ్లతో నిండి ఉన్న సశ్యశ్యామలమైన ఒక విశాల ప్రాంతం. అరబ్ ద్వీపంలో పెద్ద పెద్ద ఖర్జూర తోటలలో పరిగణించబడుతుంది. చరిత్ర కథనాల ప్రకారం హజ్రత్ మూసా (అ) కాలం నుండి ఇక్కడ ఇస్రాయీల్ సంతతి యూదులు నివాసముండేవారు. మరి కొన్ని కథనాల ప్రకారం ఖైబర్‌లో ప్రాచీన కాలం నుండి పెద్ద పెద్ద కోటలు నిర్మించుకొని యూదులు నివాసముండే వారని తెలుస్తుంది. ఇబ్రానీ భాషలో ఖైబర్ అంటే కోటలు. యూదుల కొన్ని తెగలు మదీనాలో కూడ నివాసముండేది. కాని ఖైబర్ యూదులకు ఒక ప్రాధాన్యత ఉండేది. ఇక్కడి యూదులు మిగతా యూదుల కంటే ఎక్కువ ధైర్యం, యుద్ధంలో స్థిరత్వం ప్రదర్శించేవారు. వారు ఇతరుల కంటే ఎక్కువ ఐక్యంగా ఉండిరి. దీని వలన అరబ్‌లో ఈ ప్రాంతం శక్తి, యుక్తితో కూడిన జాతిగా భవించబడెను. మదీనాలోని యూదులైనను లేదా ఖైబర్‌లోని యూదులైనను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ఇస్లాం గురించి కుట్రలు, తిరుగుబాటు చర్యలలో హద్దులు మీరిరి. కోపం, శత్రుత్వంలో ముందుకే సాగుతున్న ఈ జాతి ఇస్లాం, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఉనికిని అంతమొందించుటకు తమ శక్తి యుక్తులన్నిటిని వినియోగించుటలో ఎలాంటి తగ్గుదల చేయలేదు. మదీనా నుండి నగర బహిష్కరణ తర్వాత యూదులలోని కొందరు ఖైబర్‌లో నివాసముండసాగిరి. ఇంతకు ముందే ఒక గొప్ప యుద్ధ శక్తిగా ఉన్న ఖైబర్ ఇప్పుడు ముస్లింలకు విరుద్ధంగా ప్రమాదకరమైన ప్రణాళికలకు కేంద్రంగా మారెను. ఈ ప్రత్యేక నేపథ్యంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దైవ సూచనల ప్రకారం ఖైబర్ వైపు బయలు దేరాలని నిర్ణయించిరి.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లు ఉపదేశించారు. ప్రాథమికంగా హుదైబియా శాంతి ఒప్పందం ఒక అద్భుతమైన విజయం. పవిత్ర ఖుర్‌ఆన్ దీనిని ఒక అద్భుత విజయంగా సూచిస్తు ఇట్లు పేర్కొనెను. إِنَّا فَتَحْنَا لَكَ فَتْحًا مُّبِينًا అనగా మేము మీకు ఒక స్పష్టమైన విజయమును ప్రసాదించితిమి.

ఈ అద్భుత విజయం గుండా వెళుతు ఖైబర్, మక్కా వంటి అత్యద్భుత విజయాలు లభించాయి. వాస్తవానికి హుదైబియా శాంతి ఒప్పందం నుండి తిరిగి వస్తున్నప్పుడ మక్కా మరియు మదీనా మార్గ మధ్యలో అల్ ఫతహ్ అధ్యాయం అవతరించినప్పుడు అల్లాహ్ తఆలా ఖైబర్ విజయ వార్తనందించెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ వైపునకు వెళ్లేటప్పుడు ప్రకటన చేయించినప్పుడు హుదైబియా శాంతి ఒప్పందంలో పాల్గొన్న వారు మాత్రమే బయలు దేరాలని ప్రకటన చేయించిరి. మరొక కథనం ప్రకారం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. శత్రువుల వస్తువులను పొందు ఉద్దేశంతో మా వెంట ఎవరు బయలు దేరకూడదు. జిహాద్‌లో ఆసక్తి కలిగినవారే నా వెంట బయలు దేరవలెను.

అల్లామా ఇబ్నె ఇస్‌హాక్ మరియు ఇబ్నె సాద్ ఇట్లు ప్రస్తావించారు. ఖైబర్ యుద్ధంలోనే మొట్ట మొదటిసారి పతాక ప్రస్తావన లభిస్తుంది. ఇంతకు ముందు చిన్న చిన్న జెండాలు మాత్రమే ఉండేవి. వారి సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం నలుపు రంగులో ఉండెను. ఇది హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా చద్దరుతో సిద్ధం చేయబడెను. దాని పేరు ఉఖాబ్ ఉండెను. హజ్రత్ అలీ (రజి)కు కూడ ఒక జెండా ఇవ్వబడినట్లు కథనంలో ప్రస్తావన లభిస్తుంది. కాని ఆ జెండా ఖైబర్‌లో ఇవ్వబడింది. ఈ ప్రయాణంలో వారి సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా ఉమ్ముల్ ముమినీన్ హజ్రత్ సల్మా రజియల్లాహు అన్‌హా పాల్గొనిరి. మరొక కథనం ప్రకారం ఆరుగురు, ఏడుగురు స్త్రీ అనుచరులు కూడ ఈ యుద్ధంలో పాల్గొనిరి. మరో కథనం మేరకు ఇరవై మంది స్త్రీ అనుచరులు ఈ యుద్ధంలో పాల్గొన్నారు.

ముస్లింల సైన్యం గురించి ఖైబర్ యూదులకు తెలిసినప్పుడు వారొక బృందంను సిద్ధం చేసి చుట్టు ప్రక్కల యుద్ధ నైపుణ్యంల తెగల వైపు వారితో యుద్ధ సైనికుల సహాయం పొందుటకు పంపారు. ముర్రహ్ తెగ మాత్రం దూరదృష్టితో ఆలోచించి వారికి సహాయం చేయుటకు నిరాకరించిరి. కాని బనూ అసద్ మరియు ఘత్ఫాన్ లాంటి యుద్ధ నైపుణ్యం గల తెగలు ఆయుధాలు ధరించిన సైనికులతో కూడిన సైన్యంతో సహాయం చేయుటకు సిద్ధమైనారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. దీని మరిన్ని వివరాలు తర్వాత ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్.

రెండవ ఖుత్బా కంటే ముందు హుజూరె అన్వర్ ముగ్గురు మృతులు అనగా (1) గౌ॥ ముహమ్మద్ అష్రఫ్ గారు తండ్రి గౌ॥ ముహమ్మద్ బఖ్ష్ గారు ఆఫ్ మండీ బహాఉద్దీన్ (2) గౌ॥ హబీబ్ ముహమ్మద్ షాస్త్రీ గారు నాయిబ్ అమీర్ దువ్వమ్ కీన్యా తండ్రి గౌ॥ ముహమ్మద్ హబీబ్ షాస్త్రీ గారు మరియు (3) గౌ॥ అనూబీ మదేన్గూ గారు జింబాబ్వే సద్గుణాలను ప్రస్తావించి వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని కూడ ప్రకటించిరి. మృతులందరి క్షమాపణ, స్థాయి అంతస్తుల పెరుగుదల కొరకు హుజూరె అన్వర్ దుఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔